


బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ కోసం నందినగర్‌లో కేటీఆర్‌కు రూ. 6 లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




రజతోత్సవ పాటల సీడీని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో రసమయి బాలకిషన్, దేశపతి శ్రీనివాస్ తదితరులు




నందినగర్‌లోని తన నివాసంలో చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు వివేకానంద, మాధవరం కృష్ణారావు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, రసమయి బాలకిషన్, గాదరి కిశోర్ తదితరులు




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన కేసీఆర్, కేటీఆర్ కటౌట్లు




సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ బూత్ విశేషంగా ఆకట్టుకుంటున్నది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి ఫొటోలు దిగినట్టు భావన కలిగేలా దీన్ని ఏర్పాటు చేశారు.

## తెలంగాణ జాతిపిత కేసీఆర్

### మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ

ఎల్కతుర్తి, ఏప్రిల్ 22 : కొట్లాడి తెలంగాణ సాధించిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కేసీఆర్ మాదిరిగా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా భావించి సుపరిపాలన అందించిన రాజకీయ నాయకుడు దేశంలో మరొకరులేరని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను లేవనెత్తి, ప్రభుత్వ మెడలు వంచేందుకే సీఎం కేసీఆర్ రజతోత్సవ సభ నిర్వహిస్తున్నారని వివరించారు. సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అనంతరం ఉర్దూలో ముద్రించిన చలో వరంగల్ వాల్‌పోస్టర్‌ను విడుదలచేశారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం



### సన్నాహక సమావేశంలో గంప గోవర్ధన్

కామారెడ్డి, ఏప్రిల్ 22: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ధీమా వ్యక్తంచేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెళ్లిపోయిన నాయకులను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. కేసీఆర్ నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని, మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## రజతోత్సవ సభకు న్యాయవాదులు తరలిరావాలి

### బీఆర్ఎస్ నేత, అడ్వకేట్ జేఏసీ అధికార ప్రతినిధి ఉపేంద్ర పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న అట్టహాసంగా నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు న్యాయవాదులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేత, అడ్వకేట్ జేఏసీ అధికార ప్రతినిధి ఉపేంద్ర పిలుపునిచ్చారు. ఉద్యమపార్టీగా పురుడుపోసుకున్న బీఆర్ఎస్ రాజకీయ, అధికారపార్టీగా తనదైన ముద్రవేసుకున్నదని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక పోరాటంలో కేసీఆర్‌కు అండగా ఉన్న న్యాయవాదులు, అధికారం చేపట్టిన తర్వాత కూడా అదే పంథాలో ముందుకుసాగారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో చారిత్రాత్మకమైన రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఎల్కతుర్తిలో రజతోత్సవ జాతర

- మేడారాన్ని తలపించేలా ఏర్పాట్లు
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అందరి చూపు బీఆర్ఎస్ సభపైనే
- జాతరకు వెళ్లినట్టు ఎడ్ల బండ్లపై బైలెల్లుతున్న ప్రజలు
- చీమలదండులా పాదయాత్రలు
- డజను మంది వైద్యులు.. 10 చోట్ల ప్రాథమిక చికిత్స కేంద్రాలు
- రెండున్నర వేల మంది వలంటీర్లు
- వాకీటాకీలు.. వైఫై సౌకర్యం
- ముమ్మరంగా ఏర్పాట్లు
- సమీక్షిస్తున్న పోచంపల్లి, పెద్ది
- నేడు సభాస్థలికి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పరిశీలకులు సహా సామాన్యుల వరకు అందరి చూపు ఇప్పుడు ఎల్కతుర్తి సభపైనే ఉన్నది. తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న నిర్వహించబోయే సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉండబోతున్నది. సభకు జరుగుతున్న ఏర్పాట్ల నేపథ్యంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఎల్కతుర్తి సభ గురించే చర్చ జరుగుతున్నది. మేడారం సమ్మక్క-సారక్క జాతరను తలపించేలా జరుగుతున్న ఏర్పాట్లపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. మరో నాలుగు రోజుల్లోనే సభ జరగనుండటంతో రాష్ట్రవ్యాప్తంగా గులాబీ దండు కదలడం మొదలైంది. రాష్ట్రం నలువైపుల నుంచి జాతరకు వెళ్తున్నట్టు.. చీమల దండు కదిలినట్టు.. ఇంట్లో పెళ్లికి ఊరేగింపుగా కదిలినట్టు అప్పుడే పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా ఎల్కతుర్తికి బయల్దేరుతున్నారు. పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా ఎల్కతుర్తికి చేరుకొని, సభాస్థలిలో ఏర్పాట్లను చూసి వస్తున్నారు. ఇప్పటికే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఒకసారి సభాస్థలి వద్దకు వెళ్లివచ్చారు. ఇప్పుడు తమ తమ నియోజకవర్గాలకు, గ్రామాలకు వెళ్లి ప్రజలతో కలిసి రజతోత్సవ వేడుక కోసం కదలడం కనిపిస్తున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రతీ గ్రామం నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు రోజుల ముందు నుంచే ఎడ్ల బండ్లలో వెళ్లేవారు, పాదయాత్రగా వెళ్లేవారు తమ తమ యాత్రలను ప్రారంభించారు. సూర్యాపేట జిల్లా నుంచి ఎడ్ల బండ్ల యాత్ర మంగళవారం ప్రారంభమవ్వగా.. మరికొన్ని జిల్లాల్లో పాదయాత్రలు మొదలయ్యాయి. బృందాలుగా ఏర్పడి కొందరు.. సొంతంగా మరికొందరు జాతరకు వెళ్లినట్టు వెళ్తున్నారు. వీరంతా ఆదివారం నాటికి ఎల్కతుర్తికి చేరుతారు. స్వచ్ఛందంగా ఒక రాజకీయ పార్టీ కోసం ప్రజలు కదిలిరావడం ఇటీవల కాలంలో మనం చూసి ఉండం. ఇలాంటి అద్భుతమైన ఘట్టాన్ని ఎల్కతుర్తి సభ సందర్భంగా చూస్తున్నాం.

**డజను మంది వైద్యులు..**

సభకు వచ్చేవారి కోసం అన్ని ఏర్పాట్లను చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ 12 మంది వైద్యులను కూడా అందుబాటులో పెడుతున్నది. పది చోట్ల ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతున్నది. ఆరు అంబులెన్స్‌లను కూడా అందుబాటులో పెడుతున్నారు. లక్షలాది మంది హాజరయ్యే సభ కావడంతో ఎవరికైనా, ఏదైనా అత్యవసర చికిత్స అవసరమైతే అందించేందుకు ఈ ఏర్పాట్లన్నీ చేస్తున్నారు. ఎండాకాలం కావడంతో చాలామందికి డీహైడ్రేషన్ సమస్య ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలో కావాల్సిన మందులతోపాటు నీళ్లు, మజ్జిగ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచుతున్నారు.

**రెండున్నర వేల మంది వలంటీర్లు..**

సభ కోసం సుమారు రెండున్నర వేల మంది వలంటీర్లను పార్టీ సిద్ధం చేసింది. వారి కోసం ప్రత్యేక టీషర్టులను కూడా రూపొందించింది. వీరికి తాత్కాలికంగా శిక్షణ కూడా ఇచ్చింది. ఎవరు, ఎక్కడ ఉండాలి?.. ట్రాఫిక్ జాం కాకుండా ఎలా చూడాలి?.. నీళ్లు, మజ్జిగ ప్యాకెట్లను ఎలా అందించాలి?.. అస్వస్థతకు గురైనవారిని ఎలా తరలించాలి?.. తదితర అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. వీరిలో మెజార్టీ వలంటీర్లు ఇప్పటికే సభా ప్రాంగణం వద్దకు చేరుకొని సభాస్థలి ఏర్పాటు పనుల్లో పాల్గొంటున్నారు. వీరికి ప్రత్యేకంగా వాకీటాకీలు కూడా అందజేశారు. సభ రోజు ఒకవేళ మొబైల్ ఫోన్లు పనిచేసే పరిస్థితి ఉండకపోవచ్చు. ఈ నేపథ్యంలోనే వాకీటాకీలను అందుబాటులో ఉంచుతున్నారు.

**వైఫై సౌకర్యం కూడా..**

సభాస్థలి వద్ద మీడియా ప్రతినిధులు, ఇతరులు ఉపయోగించుకునేలా వైఫై సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ, స్థానిక మీడియాకు ఇబ్బంది కలుగకుండా వైఫై సౌకర్యాన్ని కల్పించనున్నారు.

**బయో టాయిలెట్ల ఏర్పాటు..**

సభకు వచ్చేవారి కోసం సుమారు వెయ్యి మూత్రశాలలను, మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. బయోటాయిలెట్లను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

**సెల్ఫీ బూత్‌లు..**

డిజిటల్ యుగానికి తగ్గట్టుగా ఈ సారి సభాస్థలికి సమీపంలో కొన్ని సెల్ఫీ బూత్‌లను ఏర్పాటు చేస్తున్నారు. సభకు వచ్చేవారు కేసీఆర్, కేటీఆర్‌తో ఫొటో దిగినట్టు అనుభూతి కోసం వారి చిత్రపటాలతో కూడిన సెల్ఫీ బూత్‌లను ఏర్పాటు చేశారు.



## కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 22 :పదహారు నెలల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత ఇప్పుడు ప్రజలంతా రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని భావిస్తున్నట్టు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభ ప్రాంగణాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తలసాని మీడియాతో మాట్లాడుతూ.. కుంభమేళాను తలపించేలా రజతోత్సవ సభ జరుగుతుందని అన్నారు. తెలంగాణ సమాజాన్ని మేల్కొలిపి, దశదిశలా ఉద్యమాన్ని వ్యాపించి.. స్వయంపాలన కావాలనే లక్ష్యంతో కేసీఆర్ తెలంగాణ సాధించారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచి 50వేల మంది సభకు తరలివస్తారని తెలిపారు.

## నేడు సభాస్థలి పరిశీలనకు కేటీఆర్..

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఎల్కతుర్తిలోని సభాస్థలి పరిశీలనకు రానున్నారు. అక్కడ ఉన్న పార్టీ ఇన్‌చార్జీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తున్నప్పటికీ మరింత పకడ్బందీగా ఏర్పాట్లు ఉండేందుకు అవసరమైన సలహాలు, సూచనలను కేటీఆర్ ఇవ్వనున్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి హసన్‌పర్తి మీదుగా ఎల్కతుర్తికి చేరుకొని అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అక్కడే నాయకులతోనూ మాట్లాడుతారు. అందుబాటులో ఉన్న మీడియా ప్రతినిధులతో మాట్లాడి తిరుగు ప్రయాణమవుతారు.



# బండెనక బండి కట్టి..!

**సభకు తరలిన సూర్యాపేట ప్రజలు ● 5 కిలోమీటర్లు ఎడ్లబండి నడిపిన జగదీశ్‌రెడ్డి**

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 22 : సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన రైతులు బండెనక బండి కట్టి ఎడ్ల బండ్లపై ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మంగళవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్.ఎస్ మండలం నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి ఎడ్లబండ్ల యాత్రను ప్రారంభించారు. 5 కిలోమీటర్లు ఎడ్లబండిని నడిపి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో నిర్వహించనున్న 25ఏండ్ల బీఆర్ఎస్ పండుగకు సూర్యాపేట నుంచి రైతులు ఎడ్లబండ్లతో తరలివెళ్లడం ఆనందంగా ఉందన్నారు. బండెనక బండి కట్టి.. 16 బండ్లు కట్టి.. అన్న పాటను సూర్యాపేట రైతులు మళ్లీ గుర్తుచేస్తున్నారని చెప్పారు. పది రోజుల క్రితం రైతులు తనను కలిసి ఎడ్ల బండ్లపై వెళ్దామంటే, 130 కిలోమీటర్ల మేర ఎండలో వెళ్లడం సాధ్యమైద్దా అనగా, 'కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను తట్టుకున్నోళ్లం.. ఎండలను తట్టుకోవడం లెక్క కాదు' అని రైతులు చెప్పారని గుర్తుచేశారు. ఎడ్లబండ్లతో బయల్దేరిన రైతులకు చివ్వెంల బీఆర్ఎస్ నాయకుడు జూలకంటి జీవన్‌రెడ్డి పశుగ్రాసం కోసం రూ.5 వేలు అందజేశారు.



నిజామాబాద్‌లో పోస్టర్లు చించిన వారితోనే అతికిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

# బీఆర్ఎస్ పోస్టర్ల చించివేత

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 22: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇంద్రాపూర్ ప్రాంతంలో అతికించిన బీఆర్ఎస్ రజతోవ్సవ సభ పోస్టర్లను కొందరు దుండగులు చించేశారు. బీఎర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పార్టీకార్యకర్తలు పోస్టర్లు అతికించారు. సోమవారం రాత్రి కొందరు వాటిని చించుతుండగా, గుర్తించిన బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. చించిన పోస్టర్లను తిరిగి వారితోనే అంటింపజేశారు.


మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

**NATIONAL INSTITUTE FOR MICRO, SMALL AND MEDIUM ENTERPRISES (ni-msme)**

An Organisation of the Ministry of MSME, Govt. of India, ISO 9001:2015 Certified
Accredited as UTKRISHT / 3-Star Rating by Capacity Building Commission (CBC)
Yousufguda, Hyderabad-500045, Telangana State. Ph.No.040-23633213/238
Email : nimsme-admn@nimsme.gov.in

**RECRUITMENT ON CONTRACT BASIS**

Advertisement No.ni-msme/vacancies notification/2025/03, dated 11.04.2025

| Name of the Post | No.of positions | Important Information |
|---|---|---|
| Manager(EDC)<br>Asst. Manager(EDC) | 66 (Temporary) | For more details, please visit institute's website: www.nimsme.gov.in Last date for receipt of applications is 10.05.2025 |

Sd/- Admn. & Accounts Officer




**CURRENTLY HIRING**

TransGraph Consulting Pvt. Ltd. with 20+ years of expertise in commodity risk management and agri - development, TransGraph is recruiting for following positions for its oil palm plantation project in Kamareddy, Telangana. To drive farmer engagement programs and drive area expansion for oil palm.

1. Field Officer- 6 No's
   - Qualification: B.Sc./M.Sc. Agriculture
   - Experience: 2–3 years in oil palm conversion and plantation
2. Cluster Officer / Field Supervisor – 2 No's
   - Qualification: B.Sc./M.Sc. Agriculture
   - Experience: 5–7 years in oil palm cultivation, team supervision, and stakeholder coordination

Interested candidates may send their updated resumes to: careers@transgraph.com

**TRANSGRAPH CONSULTING PVT. LTD.**
1206, 12th Floor, Tower-1, Vasavi's Sky City, Buddhimathi Knowledge Centre, Gachibowli, Hyderabad, Telangana – 500032.

केनरा बैंक
भारत सरकार का उपक्रम
**కెనరా బ్యాంక్**
(ప్రభుత్వరంగ సంస్థ) Together We Can
రికవరీ & లీగల్ విభాగం, సర్కిల్ ఆఫీస్, హైదరాబాద్ - 500025

**రికవరీ ఏజెంట్ యొక్క ఎంప్యానెల్ మెంట్**

కెనరా బ్యాంక్, సర్కిల్ ఆఫీస్, హైదరాబాద్ రికవరీ ఏజెంట్‌గా ఎంప్యానెల్‌మెంట్ కోసం అర్హులైన వ్యక్తుల నుండి దరఖాస్తును ఆహ్వానిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల్లోని శాఖల కోసం, అప్లికేషన్ ఫార్మాట్, అర్హతా ప్రమాణాలు & ఇతర వివరాల డౌన్‌లోడింగ్ కోసం బ్యాంక్ కార్పొరేట్ వెబ్‌సైట్ https://www.canarabank.comలో "కొత్త విభాగం" క్రింద "పబ్లిక్ నోటీస్ - ఎంప్యానెల్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్ ఫర్ హైదరాబాద్ సర్కిల్" కింద దర్శించండి. దరఖాస్తుకు చివరి తేది: 30.04.2025.

తేది: 22.04.2025,
ప్రదేశం: హైదరాబాద్

సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రికవరీ & లీగల్ విభాగం, సర్కిల్ ఆఫీస్, హైదరాబాద్